శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనములతో...

# శుభ మంగళ దీపిక

శ్రీ మదష్టాక్షరీ పీఠమ్ వారి ప్రథమ పుష్పం



# SHUBHA MANGALA DEEPIKA (Aandaal Songs)

A. Sridevi, Secretary, "Bhakthamrutham" Devotional Monthly
H.No. 6-3-1399, Ramagiri, NALGONDA - 508 002.
Ph. 93903 08840, 98483 56463

వెల: అమూల్యం

Pkd. 08/01/11

Audio CD

# శుభ మంగళ దీపిక

## ( శ్రీఆండాళ్ మంగళహారతులు )

నిడివి
53 ని॥ 53 సెకన్లు

ప్రవేశిక
శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామివారి
మంగళాశాసనములు

1. గోదా జయమంగళం
   ఆర్కే వేదాంతం, వేదప్రభ
2. మంగళమో జయమంగళమో
   వేదప్రభ, రమ్యభావన
3. జగదేకమాత నీకు
   యం.శ్రీధర్, రమ్యభావన
4. శ్రీధన్వి పురమున
   వేదప్రభ
5. అమ్మా అని పిలచిన
   ఆర్కే వేదాంతం, గీతా సుబ్రహ్మణ్యం
6. కర్పూర హారతులు
   రేఖ, వేదప్రభ
7. మంగళకర మహనీయమాతకు
   గీతా సుబ్రహ్మణ్యం, రమ్యభావన
8. రంగా రంగా రంగయని
   ఆర్కే వేదాంతం, రమ్యభావన,
   గీతా సుబ్రహ్మణ్యం
9. మంగళహారతులివ్వండీ
   రమ్యభావన, గీతా సుబ్రహ్మణ్యం
10. రాధకు గోవిందుడే
    ఆర్కే వేదాంతం మరియు బృందం



సమర్పణ
వదాన్యశ్రీ కుమారమ్మ గారు

**సంగీతం : శ్రీ దత్తాత్రేయ**



విశిష్ట సేవలో ...
శ్రీ యం. శ్రీనివాస్, విశాఖపట్నం
శ్రీ వెంకట్ గరికపాటి, హైదరాబాద్

ప్రత్యేక పర్యవేక్షణ, వితరణ
సహృదయశ్రీ సుభాశ్ గారు

ప్రాప్తిస్థానం :
ఎ. శ్రీదేవి, కార్యదర్శి, "భక్తామృతం" ఆధ్యాత్మిక మాసపత్రిక
ఇ.నెం. 6-3-1399, రామగిరి, నల్లగొండ - 508 002.
ఫోన్ : 93903 08840, 98483 56463
ఇమెయిల్ : bhakthamrutham@gmail.com

రచన & స్వరకల్పన
ఆర్కే వేదాంతం



**Srimadastakshari Peetham, H.NO. 1-3/21-30, Gurukruparoad,**
**Kamakotinagar, Vidyadharapuram, Vijayawada - 521 012.**



All rights reserved unauthorised public performance
copying duplicating of this book prohibited

శ్రీమతే రామానుజాయ నమః

ప్రియ భగవత్ బంధువులారా !

ఈ ధనుర్మాస శుభ సమయంలో శ్రీరంగనాధుని గురించి వ్రతం చేసిన గోదాదేవి మహిమను చాటుతూ, గోదా రంగమన్నారులకు మంగళహారతులు పట్టే ఈ శుభ మంగళ దీపకను శ్రీమాన్ ఆర్కే వేదాంతం స్వామివారు రచించి, స్వరపరచి భక్తులకు అందించడం మాకు చాలా సంతోషాన్ని కలిగించినది. అద్భుతమైన ఈ పాటలు శ్రీరంగనాధునికి, జగత్ జననియైన గోదాదేవి హృదయాన్ని తాకి జీవులయొక్క పాపాలు ఉపశమించ బడతాయి. ఈ మంగళ దీపికలు అందరి గృహాలకు చేరి, మీ మనస్సుల్లో స్థిరంగా గోదారంగమన్నార్‌లకు మంగళం పాడేవిగా విరాజిల్లాలి అని, ఇటువంటి గీతాలను మనకు అందించిన రామకృష్ణ మాచార్యస్వామివారికి, వారి బృందానికి మరియు ఈ పుస్తక ముద్రణకు సహకరించి వదాన్యశ్రీ కుమారమ్మగారికి, తమవంతు సహకారాన్ని అందించిన శ్రీ సుభాశ్, శ్రీ యం. శ్రీనివాస్, శ్రీ వెంకట్ గరికపాటి, శ్రీమతి ఎ. శ్రీదేవి, శ్రీ దత్తాత్రేయ, శ్రీ కొండయ్య గారలకు, పుస్తకాన్ని సకాలంలో ముద్రించి అందజేసిన శ్రీమాన్ కాటూరి మధుసూదనాచార్యులకు అనేకానేక మంగళాశాసనములు చేస్తున్నాము.

శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి

శ్రీమతే రామానుజాయ నమః శ్రీమదష్టాక్షరీ యతిభ్యోనమః

# పాటల తల్లికి పాటల సేవ

పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామివారి చరణార విందములకు అనేక దాసోహములు సమర్పించుకుంటూ...

ఈ పాటలు గత పది సం॥ల నుండి మా సిద్దార్థ కాలనీలో నెలకొన్న శ్రీఆండాళ్ తల్లి సన్నిధిలో పాడుకోవడానికి భక్తుల కోరికమేరకు సాధారణ సంగీత, సాహిత్య స్థాయిలో కూర్చబడినవి. గత ఐదు సం॥ల క్రితం శ్రీవిల్లిపుత్తూరులో అమ్మ స్వయంగా ఆలకించినవి. తిరిగి 2010 నవంబర్ 12 నుంచి 17 వరకు జరిగిన శ్రీలక్ష్మీనారాయణ మహాయాగంలో వివిధ సందర్భాలలో ఆచార్యుల వెంట నగర సంకీర్తనలో శ్రీవిల్లిపుత్తూరు గ్రామమంతటా వినిపించబడినవి. అదొక గొప్ప దివ్యానుభూతి. ఎవరు నమ్మినా, నమ్మకపోయినా పై సంఘటనలో నా ప్రమేయం లేదు. కనుక అవి అద్భుతాలు. నా జీవితంలో అరుదైన అదృష్టాలు. స్వామివలె మన ఆచార్యులు కూడా మంచి సంకీర్తనాప్రియులు. హృద్యమైన గానానికి వారు పరవశులు కావడం ఎన్నో సార్లు మాకు ప్రత్యక్షానుభవం. ఈ విధంగా ఆచార్యుని మంగళాశాసన స్పర్శ ఉన్నవి కావుననే శ్రీవిల్లిపుత్తూరులో అమ్మ సన్నిధిలోనే ఈ పాటలు సిడి రూపం ధరించడానికి నోచుకున్నవి.

ఈ కార్యక్రమానికి శ్రీవైష్ణవ సేవాసక్తులు, ఆచార్యనిష్ఠ కలిగిన వారైన శ్రీమాన్ సుభాశ్ గారు సారధ్యం వహించగా, వదాన్యశ్రీ  కుమారమ్మగారలు ద్రవ్య సహకారముతో తమ ఉదారతను చాటుకున్నారు. వీరితో పాటు శ్రీమతి ఎ. శ్రీదేవి, శ్రీ యం. శ్రీనివాస్,  శ్రీ వెంకట్ గరికపాటి వారలు తమ వంతు సహకారాన్ని అందించారు. శ్రీ జీయర్ స్వామివారు సిడికి శుభ మంగళ దీపిక అని నామకరణం చేయడమే కాక వారి స్వరముతో మంగళాశాసనము చేస్తూ మనల్ని అను గ్రహించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ కార్యక్రమానికి కర్త, కర్మ, క్రియ అంతా కూడా ఆచార్య అనుగ్రహమే.

ధనుర్మాసములో కాకుండా నిత్యం గృహారాధనలో కూడా నీరాజన సేవకు ఉపయోగపడి ఈ పాటలు మీకు భక్తి రసానందాన్ని కల్గిస్తాయని మా ఆకాంక్ష. తక్కువ వ్యవధిలోనే వీలైనంత ఎక్కువ నాణ్యతను అందించాలని ప్రయత్నం జరిగినది. కనుక తప్పొప్పులను దృష్టిలో పెట్టుకోకుండా మా గాయనీ గాయకులను, వాద్యబృందమును, మాకు సహకరించిన వారందరిని ఆశీర్వదించి, మీహృదయ ఔదార్యమును చాటుకోవలసినదిగా ప్రార్థన.

రామానుజదాసుడు



ఆర్కే వేదాంతం, నల్లగొండ

సెల్ : 98483 56463

# గోదా జయమంగళం

**రాగం : మధ్యమావతి తాళం : ఆది**

గోదా జయమంగళం
గోవిందా ప్రియమంగళం
గోదా జయ మంగళం
ముక్తి మార్గ ప్రబోధా ప్రియ మంగళం ॥ ॥గోదా॥

వనబాలికవై వుదయించి
వనమాలిక నీవు ధరించి
వనితలతో వ్రతమొనరించి
వనజనాభు హృదినలరించి
వనమాలిని నీ వనమాలికతో
జయించి వరించి తరించినావో ॥ ॥గోదా॥

ఆళ్వారుల ప్రేమ కదంబం
ఆచార్యుల సూక్తి సుగంధం
శుభ గీతిక లల్లితివమ్మా
శుకరవమున పలికితివమ్మా
శ్రీపతి దాసులు ఇహము పరము
చరించి తరించు సాధననొసగిన ॥ ॥గోదా॥

# మంగళమో జయ మంగళమో

**రాగం : బృందావన సారంగ      తాళం : చతురస్రగతి**

మంగళమో జయ మంగళమో
శుభ మంగళమో జననీ
మంగళదాయిని మంగళకారిణి
మంగళ రూపిణీ జననీ మంగళ రూపిణీ ॥ ॥మంగళ॥

బంగరు కాంతుల బాలిక
శృంగార మమతల డోలిక
రంగని ఎదపై మాలిక
శ్రీరంగ మంగళ దీపిక
గంగోద్భవ పద సేవిక
శారంగధర హృదయ నాయిక ॥ ॥మంగళ॥

సుందరమగు నీ మాలలే
గోవిందునికే విందాయెలే
అందమైన హరి లీలలే
ఆనంద గీతమై పోయెలే
బృందావన సంచారిణి
యదునందనంద ప్రియభామిని ॥ ॥మంగళ॥

# జగదేకమాత నీకు

రాగం : మాధ్యమావతి తాళం : తిశ్ర

జగదేకమాత నీకు జయమంగళం
తులసీ వనజాత నీకు శుభమంగళం
జయమంగళం నిత్య శుభ మంగళం ॥ ॥జగదేక॥

ధరణిని పరిపాలించే ధరహాసిని
కరుణసుధలు కురియించే కమలలోచనీ
దరహాసినీ దివ్యమంగళం
కమల లోచనీ కర్పూర మంగళం ॥ ॥జగదేక॥

రంగని ప్రణయాంత రంగ రమణీమణి
మంగళకర మార్గశీర్ష మధుర గాయనీ
రమణీమణీ రమ్య మంగళం
మధుర గాయినీ మహిత మంగళం ॥ ॥జగదేక॥

సేవించిన శుభములొసగు శుభదాయిని
భావించిన అభయ మొసగు భవతారిణీ
శుభదాయినీ సర్వమంగళం
భవతారిణీ భవ్యమంగళం ॥ ॥జగదేక॥

# శ్రీధన్వి పురమున

**రాగం : బృందావన సారంగ తాళం : ఆది**

శ్రీధన్వి పురమున వెలసీ
శ్రీధరుని లీలలు తలచీ
శ్రీరంగనాథుని చేరిన
రమణీ మంగళం
గోదాజననీ మంగళం ॥

అమ్మ నిన్ను నమ్మినాము ఆదరించవమ్మా....
కమ్మనైన పాటల తల్లీ కాపాడవా... ॥ ॥శ్రీ॥
నీకు ఆలయము మా యిల్లు నిలిచి యుండవమ్మా
నీకు నిత్యపూజలు చేసే భాగ్యమీయవా ॥ ॥శ్రీ॥



# అమ్మా అని పిలచిన

**రాగం : ఆనందభైరవి** **తాళం : ఆది**

అమ్మా అని పిలచిన చాలును ఆదరింతువులే
నమ్మి మదికొలచిన చాలును ఆదుకొందువులే ॥

జననీ గోదా వందనము
జగదేక మాతా వందనము
రంగని శ్రీసతి మంగళము
శృంగార మమతల మంగళము ॥ ॥జననీ॥

ఘల్లూ ఘల్లనుచూ పదముల అందెలేమ్రోగ
జల్లూ జల్లనుచూ కరముల కంకణములాడా
తల్లీ నీ చల్లని దీవెనే చల్లీ (మా తల్లీ-2)
శ్రీవిల్లిలాగ మాయిల్లు నేడు విలసిల్లగ రావమ్మా॥ ॥జననీ॥

సిరులూ కురిపించే నీ చిరునవ్వులొలికించీ
వరమే అందించే నీ కనుచూపు ప్రసరించీ
అమ్మా తియ్యతియ్యని పాటల కొమ్మా (మా అమ్మా-2)
ఏ జన్మకైన నీ కమ్మనైన ఒడి వీడగ నీకమ్మా ॥ ॥జననీ॥

# కర్పూర హారతులు

**రాగం : ఆనందభైరవి తాళం : ఆది**

కర్పూర హారతులు - కల్హార మాలికలు
మన దేవికి అర్పించుదమా
మనసారగ అర్చించుదమా
శ్రీవరలక్ష్మి దివ్యవ్రతం-సేవకాభీష్ఠఫలప్రదం ॥
పసుపు- కుంకుమలు - పువ్వులు
పళ్ళెరముల నుంచీ
పరమభక్తి తోడ - ఆ తల్లి
పదముల కడవుంచీ
పదికాలాలు సౌభాగ్యాలు
ప్రసాదించమని కోరుదమా ॥ ॥శ్రీ॥
నిరతము వేడినచో - ఆ తల్లి
సిరసంపదలొసగూ
కరుణామయ మూర్తి - మాత మన
దురితము లెడబాపు
వరములనొసగే మురహరుతరుణిని
మరిమరి రమ్మని కోరుదమా ॥ ॥శ్రీ॥

# మంగళకర మహనీయ మాతకు

రాగం : సావేరి తాళం : ఆది

మంగళకర మహనీయ మాతకు మంగళ హారతులు
కరుణారుణ కమలాలయ కాంతకు కర్పూర హారతులు ॥
॥మం॥

దేవ దేవుని పట్టపురాణికి – దివ్య హారతులు
శ్రీమన్నారాయణ సుమనోహరికివే – శుభ హారతులు ॥
॥మం॥

కుందరదన రాకేందు వదనకివె – సుందర హారతులు
సింధు తనయ శ్రీచందన గంధికి – చంద్రిక హారతులు ॥
॥మం॥

మధుర హృదయ మధుసూధనరాణికి – మానస హారతులు
మధుర మధుర మధుసన్నిభాదరకు – మణిమయ హారతులు॥
॥మం॥

# రంగా రంగా రంగయని

**రాగం : అభేరి** **తాళం : ఆది**

రంగా రంగా రంగయని శ్రీరంగని కనరమ్మా
రంగని ప్రణయతరంగిణి గోదకు మంగళమనరమ్మా ॥
॥రంగా॥

వటపత్రముపై బాలకుడో
రంగ నగరమున నాయకుడో
తిరుమలగిరి వేంకట విభుడో
మన సిరియాండాళుకు ప్రియసఖుడో ॥ ॥రంగా॥

తులసీ వనమున పసిబాల
పెరియాళ్వారుల సుమమాల
హరిగుణ గానామృతలోల
శ్రీహరిచరణార్పిత శుభశీలా ॥ ॥రంగా॥

మార్గళి దీక్షా వైభవమో
మానస పూజా సుమఫలమో
గోదారంగని పరిణయమో
ఇది ముక్తికి మరియొక సాధనమో ॥ ॥రంగా॥

# మంగళ హారతులివ్వండీ

**రాగం : నీలాంబరి** **తాళం : చతురస్రగతి**

మంగళ హారతులివ్వండీ శుభ
మంగళ గీతిక పాడండీ...
అంగన మంగళ మాలికలిడి, తన
చెంగిట రంగని ఛెంగున తెచ్చెను ॥ ॥మం॥

పసుపూ కుంకుమ లివ్వండీ ఇక
పసిడి పారాణి పెట్టండీ
చందన సేవలు చేయండీ, శ్రీ
గంధము మెడకు పూయండీ
సుందరి హృదయ సుగంధముతో
గోవిందుని ప్రణయ ప్రబంధము వ్రాసెను॥ ॥మం॥

పువ్వుల పల్లకి యెత్తండీ, సిరి
మువ్వల నాట్యము చేయండీ,
జడలో పవ్వులు ముడవండీ, తన
ఒడిలో పండ్లను నింపండీ
అంగన వలపు విహంగ మదే
శ్రీరంగపు శిఖరముపై విహరించెను ॥ ॥మం॥

# రాధకు గోవిందుడే

రాగం : వలజి తాళం : తిశ్ర

రాధకు గోవిందుడే - గోదకు గోవిందుడే
రాధా గోదా మాధవీ - మదనుడు గోవిందుడే ॥
గోవింద గోవింద గోవింద కృష్ణ
గోపాల గోపాల గోపాల కృష్ణ
గోవింద కృష్ణ - గోపాల కృష్ణ - రాధాకృష్ణ - గోదాకృష్ణ ॥
॥రాధ॥

యమునకు గోవిందుడే - రమణికి గోవిందుడే
యమున,రమణి,నెమలిపించశోభకు గోవిందుడే ॥
గోవింద కృష్ణ (అ.ప.) ॥రాధ॥

వెన్నకు గోవిందుడే - కన్నెకు గోవిందుడే
వెన్నెలలోన కన్నెల కన్నుల కాంతుడు గోవిందుడే ॥
గోవింద కృష్ణ (అ.ప.) ॥రాధ॥

వెదురుకు గోవిందుడే - మధురకు గోవిందుడే
వెదురు మధుర గాన ధ్యాన రసికుడు గోవిందుడే ॥
గోవింద కృష్ణ (అ.ప.) ॥రాధ॥

పువ్వుకు గోవిందుడే – నవ్వుకు గోవిందుడే
పువ్వుల నవ్వులు చూసి ఆడు మువ్వకు గోవిందుడే ॥
గోవింద కృష్ణ (అ.ప.) ॥రాధ॥

గోవుకు గోవిందుడే – గోటికి గోవిందుడే
గోవుల బాధలు గోటితో బాపిన ఘనతకు గోవిందుడే ॥
గోవింద కృష్ణ (అ.ప.) ॥రాధ॥



# అష్టాక్షరీ అద్భుతాలు

1. "ఓం నమో నారాయణాయ" తిరుమంత్రం(అష్టాక్షరీ)
2. శ్రీమదష్టాక్షరీ పీఠం తరపున మొదటి పుష్పం
3. స్వామివారి తిరునామములో "అష్టాక్షరీ"
4. ఈ పాటలు అర్పించినది "శ్రీగోదారంగమన్నార్"
   (8 అక్షరములు) ల పాదపద్మములకు
5. శ్రీవిల్లిపుత్తూరు యజ్ఞం ఏర్పాట్లకై మేము మధురై చేరినది
   నవంబర్ 8, 2010
6. శ్రీవిల్లిపుత్తూరులో గడిపిన దినములు ఎనిమిది (8)
   నవంబర్ 10 నుంచి 17, 2010
7. శ్రీవిల్లిపుత్తూరులో అమ్మవారి సన్నిధిలో ఈ పాటల
   రికార్డింగ్‌కై విజ్ఞాపన చేసిన దినము నవంబర్ 17=1+7=8
8. ఈ పాటల సిడికి స్వామివారు పెట్టిన పేరు "శుభమంగళదీపిక"
   దీనిలో అక్షరాల సంఖ్య ' 8 '
9. ఆంగ్లంలో "MANGALAM" (మంగళం) అక్షర సంఖ్య 8
10. ఈ సిడిని రికార్డింగ్‌కు మేము స్టూడియో వారిని కలిసిన
    తేది. డిసెంబర్ 8, 2010

11. ఈ సిడిలో స్వామివారి మంగళాశాసనములు, గాయకులు, సంగీతం సమకూర్చిన వారితో కలిపి 8 మంది పాల్గొన్నారు
12. ఈ సిడిలో 'మంగళం' అనే పదంతో పాటల సంఖ్య 8
13. ఈ పాటల సిడి నిడివి 53 నిమిషాల 53 సెకన్లు
14. ఈ సిడి తయారు చేయడానికి అయినఖర్చు రూ. 53 వేలు
15. ఈ సిడి నామమాత్రపు ధర రూ. 53/-
16. ఈ సిడి ఆవిష్కరణ తేది జనవరి 8, 2011
17. ఈ సిడి ఆవిష్కరణ రోజున పాశురం అమ్మవారికి ఇష్టమైన మంగళహారతికి సంబంధించినది (పోత్తి పాశురం-24/8)

**ఈ సిడిలో అద్భుతాల సంఖ్య 17=1+7=8**

శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనాలతో చేపట్టిన ఈ కార్య క్రమంలో ప్రతి పని కూడా మాకు యాదృచ్ఛికంగా ఎనిమిదితో ముడిపడడం మాకు ఎంతో ఆనందాన్ని ఇవ్వడమే కాకుండా ఆచార్యకృపతో చేపట్టిన ఏ కార్యక్రమమైనా ఏదో ఒక అద్భుతాన్ని కలిగే ఉంటుందని ఈ కార్యక్రమం ద్వారా లోకానికి నిరూపణ జరిగింది.

**శ్రీమదష్టాక్షరీ భక్త మండలి, నల్లగొండ శాఖ.**



శ్రీ ఉపమాక క్షేత్రంలో గరుడాద్రిపై శిలారూపంలో వెలసియున్న
శ్రీమహాలక్ష్మీసమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి మూలవరులు



శ్రీమద్భగవద్రామానుజ సిద్ధాంత చంద్రిక

శ్రీమదష్టాక్షరీ యతీంద్రుల మానస పుత్రిక

సంపూర్ణ ఆధ్యాత్మిక విజ్ఞాన మాసపత్రిక

# " భక్తామృతమ్"

**చదవండి, చదివించండి...**

**ఉపయుక్త గ్రంథావళిలో చేర్చండి**

మీ ఆత్మీయుల పుట్టినరోజు,

పెళ్ళిరోజు కానుకగా అందించండి

**సంవత్సర చందా రూ. 151/-**

**శాశ్వత చందా రూ. 1116/-**

ఎం.ఓ లేదా డ్రాఫ్టు ద్వారా క్రింది చిరునామాకు పంపగలరు

**భక్తామృతమ్ ఆధ్యాత్మిక విజ్ఞాన మాసపత్రిక**

**ఏ.శ్రీదేవి, ఇం.నెం.6-3-1399, రామగిరి,**

**నల్లగొండ-508 002**

ఫోన్ : **93903 08840, 97055 13379**